కార్తిక ఆకాశదీపం ప్రారంభం

కార్తిక ఆకాశ దీపం పూజలను నిర్వహిస్తున్న అంబర్‌పేట దేవస్థాన సేవాసమితి ప్రతినిధులు

అంబర్‌పేట, నవంబర్ 3 : అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో అంబర్‌పేట మహంకాళి దేవాలయం వద్ద కార్తిక ఆకాశదీపం పూజలను నిర్వహించారు. సేవా సమితి చైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, బొడ్రాయి పునఃనిర్మాణ కమిటీ కన్వీనర్ సి.శ్రీనివాస్‌ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బింది మల్లి కార్జున్‌గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్, కమిటీ ప్రతినిధులు మోర పాండుముదిరాజ్, డి.తుకారాం, మోర భోజరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సదర్ వేడుకలకు అడిషనల్ డీసీపీ

కాచిగూడ చెప్పల్‌బజార్‌లో శనివారం అర్ధరాత్రి అట్టహాసంగా నిర్వహించిన సదర్ సమ్మేళనంలో ఈస్ట్‌జోన్ అడిషనల్ డీసీపీ జోగుల నర్సయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు నాగేందర్ బాబ్జి, మదన్‌యాదవ్, ఎల్. రమేశ్, నామం రాజు తదితరులు పాల్గొన్నారు.

– కాచిగూడ, నవంబర్ 3

సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు

యాదవుల ఆత్మగౌరవానికి ప్రతీకగా జరుపుకునే సదర్ సమ్మేళన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించడం పట్ల గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం ట్రస్టు సభ్యుడు వుమ్మెల కిషన్‌యాదవ్ హర్షం వ్యక్తం చేస్తూ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

– సుల్తాన్‌బజార్

వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

అబిడ్స్, నవంబర్ 3 : గుడిమల్కాపూర్ మహేశ్‌నగర్ కాలనీలో అలువేలు మంగ, పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. పురోహితులు భాస్కరభట్ల రాహుల్ శర్మ పర్యవేక్షణలో కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా చేపట్టారు. మహేశ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించగా పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీ ప్రతినిధులు పట్నం సుబ్బారావు, ముల్లె రాకేశ్, న్యాయవాది రాజశేఖర్, గొరిగె శ్రీనివాస్, నరసింహ గౌడ్, కిశోర్‌గుప్తా, ఠాకూర్ ఉదయ్‌సింగ్, ప్రమోద్, గార్లపల్లి ప్రదీప్ కుమార్, గోపాల్ రెడ్డి, రాంరెడ్డి, దేవేందర్ చారి, ప్రేమ్ కుమార్ గుప్తా, రఘు, సాయి, ప్రశాంత్, నరేందర్ ఠాకూర్, రవీందర్ సాగర్, లక్ష్మణ్‌లు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నారు. కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్, కార్వాన్ బీజేపీ ఇన్‌చార్జ్ ఠాకూర్ అమర్‌సింగ్, మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాశ్, రాష్ట్ర కురుమ యువత అధ్యక్షుడు తూముకుంట అరుణ్‌కుమార్, బీజేపీ నాయకులు దేవర వంశీ, ప్రముఖ న్యాయవాది సాగర్, బీఆర్ఎస్ నాయకులు అంబటి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు మాడిశెట్టి సదానందం గుప్తా, వేణు, కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. రాత్రి పురవీధులలో స్వామి వారి పల్లకి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమర్‌నగర్ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు వెంకటేశ్, రేగొండ రాములు తదితరులు పాల్గొన్నారు.

మహేశ్‌నగర్‌లో శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న వేద పండితులు

శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులు

రాష్ట్రాన్ని కేసీఆర్ దేశంలోనే అగ్రగామిగా నిలిపారు

బీఆర్ఎస్ కార్యకర్త బబ్లూసింగ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు

కాచిగూడ,నవంబర్ 3: మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి, దేశంలోనే అగ్రగామిగా నిలిపారని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఆదివారం కాచిగూడలో డివిజన్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ.. బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, అందుకు పేద ప్రజల కోసం కేసీఆర్ ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని అమలు చేయకపోవడంతో ప్రజలు కాంగ్రెస్‌ను ఛీ కొడుతున్నారని అన్నారు. పేదల కోసం సంక్షేమ పథకాలను చేపట్టిన బీఆర్ఎస్ పార్టీని రానున్న సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ ఎన్నికల్లో గెలిపించడానికి సంసిద్ధులై ఉన్నారని, అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పథకాలను సద్వినియోగపరుచుకున్న లబ్ధిదారులందరూ బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు బబ్లూసింగ్, అంటోని తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్ ఇంటికి సీఎం రేవంత్‌రెడ్డి

మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు ఇంట్లో శనివారం రాత్రి కేదారేశ్వర నోము నిర్వహించారు. ఈ నోముకు పలువురు ప్రముఖులతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి కూడా పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అలాగే మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, గీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి శశిధర్‌రెడ్డి, మైనంపల్లి హన్మంతరావు, గోనె ప్రకాశ్‌రావు, కోదండరెడ్డి, రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్, ఆర్.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

– అంబర్‌పేట, నవంబర్ 3

తలసానిని కలిసిన ఆనంద్‌కుమార్‌గౌడ్

రాష్ట్ర మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సహకారంతో గోషామహల్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టినట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. దీపావళిని పురస్కరించుకుని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

– అబిడ్స్, నవంబర్ 3

మాచిరాజు బాలసాహిత్య పురస్కారాలు ప్రదానం

అవార్డు గ్రహీతలకు పురస్కారాలు ప్రదానం చేసిన ప్రొఫెసర్ మృణాళిని

రవీంద్రభారతి, అక్టోబర్ 3 : తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో బాలసాహిత్య పరిషత్, మాచిరాజు బాల సాహిత్య పీఠం ఆధ్వర్యంలో మాచిరాజు సీతారామయ్య-తర్నకుమారి దంపతుల స్మారక బాలసాహిత్య పురస్కారం-2024 కార్యక్రమం ఆదివారం రవీంద్రభారతిలో నిర్వహించారు. డా. దాసరి వెంకటరమణ సభా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహామండలి కన్వీనర్ ప్రొఫెసర్ మృణాళిని, విశిష్ట అతిథిగా డా. నాగసూరి వేణుగోపాల్, కన్నిగంటి అనసూయ విచ్చేసి డా. పత్తిపాక మోహన్, చొక్కాపు వెంకటరమణకు మాచిరాజు సీతారామయ్య-రత్నకుమారి దంపతుల స్మారక బాల సాహిత్య పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మృణాళిని మాట్లాడుతూ.. మాచిరాజుకు సీతారామయ్య దంపతుల పురస్కారం ఇవ్వటం ఎంతో సముచితంగా ఉంటుందని, బాల సాహిత్య రంగానికి తమ జీవితాలను అంకితం చేసిన వీరికి బాల సాహిత్య పురస్కారాలు లభించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల సాహిత్య పీఠం వ్యవస్థాపకులు మంచిరాజు కామేశ్వరరావు, పైడిమర్రి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

కార్వాన్ నియోజకవర్గం జియాగూడకు చెందిన ఈశ్వర్‌రావుకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్‌రూ. 1.10లక్షల చెక్కును ఎమ్మెల్సీ రహమత్‌బేగ్, కార్పొరేటర్ నవాజుద్దీన్ అహ్మద్ ఆదివారం అందజేశారు.

– మెహిదీపట్నం

ముగిసిన సదర్ ఉత్సవాలు

కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్‌లో సదర్ ఉత్సవాలు ముగిశాయి. ఈ ఉత్సవాలలో బీఆర్ఎస్ నాయకులు, గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు కోయల్‌కార్ గోవింద్‌రాజ్, వసంత్‌రెడ్డి, జగదీశ్‌యాదవ్ పాల్గొన్నారు. లంగర్‌హౌస్‌లో ప్రతి ఏడాది నిర్వహించే సదర్ ఉత్సవాలతో యువకుల్లో స్నేహ భావం పెరుగుతుందని యాదవ సంఘం నాయకులు ఆరెళ్ల జగదీశ్‌యాదవ్ అన్నారు.

–మెహిదీపట్నం, నవంబర్ 3

సన్మానం

రాష్ట్ర ప్రభుత్వం సదర్ సమ్మేళనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించడంలో పెద్దన్న పాత్ర పోషించిన మాజీ పార్లమెంట్ సభ్యుడు మందడి అంజన్‌కుమార్ యాదవ్‌కు గోషామహల్ యాదవ సంఘం నాయకులు ఆర్. శంకర్‌లాల్‌యాదవ్, ఆవుల వినోద్‌యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని కార్యాలయంలో అంజన్‌కుమార్ యాదవ్‌ను కలిసి సత్కరించారు.

– అబిడ్స్, నవంబర్ 3

ఎల్బీ స్టేడియంలోని ఫతేమైదాన్ క్లబ్(ఎఫ్ఎంసీ)కి నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన టి.శేషనారాయణ, సభ్యుడిగా ఎన్నికైన ఎస్.ఆర్. విజయరాజును కాచిగూడకు చెందిన తెలంగాణ జూనియర్ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి. లక్ష్మయ్య గంగపుత్ర, నగర టీఎన్జీవోస్ ఉపాధ్యక్షుడు ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆదివారం కలిసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

– కాచిగూడ, నవంబర్ 3

వాడిన దుస్తుల వితరణ

రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ మహాదేవపట్నం నగర్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజునగర్, సేవా బస్తీలో వాడిన దుస్తుల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసర ప్రాంతాల ప్రజలు విచ్చేసి తమకు నచ్చిన దుస్తులు తీసుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో సాయి వరప్రసాద్, జై. శివరావు, కె చంద్రకిశోర్, డి. బాలాజీ, ఎ. సురేశ్, ఎ. వెంకటేశ్, ప్రసన్నకుమార్, లోకేశ్, జి. రాముడు, సీఎస్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

– అబిడ్స్, నవంబర్ 3

ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బట్టల పంపిణీ

మెహిదీపట్నం(మహదేవపట్నం) ఆర్ఎస్ఎస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గుడిమల్కాపూర్ అల్లూరిసీతారామరాజు నగర్‌లో పేదలకు బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి వరప్రసాద్, జై శివరావు, కె.చంద్ర కిశోర్, డి. బాలాజి, ఎ.సురేశ్, ఎ.వెంకటేశ్, ప్రసన్న కుమార్, లోకేశ్, జి. రాముడు, సీఎస్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

– కార్వాన్, నవంబర్ 3

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

సుల్తాన్‌బజార్, నవంబర్ 3 : లోక కల్యాణార్థం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించడం జరిగిందని ఇసామియా బజార్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొమిరిశెట్టి అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని కోఠి ఇసామియా బజార్‌లోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సామూహిక శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని 117 జంటలతో అత్యంత భక్తి శ్రద్ధలతో, వేద పండితుల మంత్రోచ్ఛారణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 108 జంటలతో వ్రతం నిర్వహించాలని సంకల్పించినప్పటికీ 117 జంటలు వ్రతంలో పాల్గొనడంతో ఎంతో మంచి విషయమని అన్నారు. ఉదయం నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించినట్లు తెలిపారు. వ్రతాన్ని నిర్వహించిన అనంతరం భక్తులకు అన్న ప్రసాద పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇసామియా బజార్ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రవి కుమార్, కోశాధికారి యర్రం లక్ష్మణ్, ఐపీపీ మ్యాడం అశోక్ గుప్తా, ప్రాజెక్ట్ కన్వీనర్ హర్‌నార్‌తిని శ్రీనివాస్, ప్రాజెక్ట్ చైర్మన్ బెజుగం శ్రీధర్, ప్రాజెక్ట్ కో కన్వీనర్‌లు గుంజు విక్రమ్, సముద్రాల రాజ్‌కుమార్, ప్రాజెక్ట్ కో చైర్మన్‌లు కల్వకుంట్ల శ్రీని వాస్, గాదే మహేశ్, విప్పల అనిల్‌తో సం ఘం సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతాన్ని జరిపిస్తున్న శ్రవణ్ స్వామి

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న జంటలు

సమస్యలు పరిష్కరిస్తున్నాం

ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. ఆదివారం టోలిచౌకిలో నానల్‌నగర్ కార్పొరేటర్ నసీరుద్దీన్‌తో కలిసి ఆయన పర్యటించారు.

– మెహిదీపట్నం, నవంబర్ 3

అహ్మద్‌నగర్‌లో నాంపల్లి ఎమ్మెల్యే పర్యటన

అహ్మద్‌నగర్ డివిజన్ ఫస్ట్ లాన్సర్‌లో ఉన్న బాదేపా దర్గాలో జరుగనున్న ఉర్సు ఉత్సవాల కోసం ఏర్పాట్లను ఆదివారం ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ పర్యవేక్షించారు. ఉర్సు కోసం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.

– మెహిదీపట్నం

కోవెల రంగనాయక స్వామి ఆలయంలో శివ లింగ ప్రతిష్ఠ పూజలు

కార్వాన్ నియోజకవర్గం నానల్‌నగర్ డివిజన్ ఇందిరానగర్ ఫ్లోర్ మిల్ వద్ద ఉన్న కోవెల రంగనాయక స్వామి ఆలయంలో మూడు రోజులుగా జరిగిన శివ లింగ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో సంగం రామాలయం మఠాధిపతి రాహుల్‌దాస్ బాబా ముఖ్యఅతిథిగా విచ్చేసి దాతలు సుంకరి షాలిని ప్రేమ్ కిశోర్‌లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వసంత, నాయకులు జనార్దన్, శోభాపాండే, నర్సింగ్‌రావు, గుంటి విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

–మెహిదీపట్నం, నవంబర్ 3

స్వీపర్ సాయిమల్లు కుటుంబానికి న్యాయం చేయండి

కాచిగూడ, నవంబర్ 3 : గత నెల 23వ తేదీ ఉదయం 5 గంటలకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హర్రాస్‌పెంటకు చెందిన స్వీపర్ సాయిమల్లు(70) కుటుంబానికి న్యాయం జరిగేలా చేయాలని హిందూ శ్మశానవాటిక ప్రబంధక సమితి అధ్యక్షుడు ఎస్.గోపాల్‌రావు కాచిగూడ పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. విధులు నిర్వహించడానికి ఇంటి నుంచి శ్మశానవాటికకు వెళ్లడానికి రోడ్డు దాటుతుండగా అదే సమయంలో వచ్చిన గుర్తుతెలియని ద్విచక్రవాహనదారుడు ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని, ఘటన జరిగి 12 రోజులైనా కారుకుడైన ద్విచక్రవాహనదారున్ని పట్టుకోకపోవడం విడ్డూరమని ఆయన అన్నారు. మృతి చెందిన సాయిమల్లు కుటుంబానికి త్వరితగతిన న్యాయం చేసి, ఆదుకోవాలని కాచిగూడ పోలీసులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

అజంతా రైల్లో దొంగతనం

కాచిగూడ, నవంబర్ 3: అజంతా రైల్లో ప్రయాణికురాలి బంగారు ఆభరణాలు, ఫోన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. ఔరంగాబాద్ ప్రాంతానికి చెందిన రమేశ్‌నగరి భార్య నూతన్ రమేశ్‌నగరి(68)అజంతా రైల్లో కాచిగూడకు వస్తుండగా నిజామాబాద్‌లో బ్యాగు చూసుకునేసరికి 15 గ్రాముల బంగారు ఆభరణాలు, ఖరీదైన ఫోన్‌ను దొంగిలించారు. ఆదివారం కాచిగూడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం నిజామాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు రైల్వే సీఐ తెలిపారు.

వాహనం ఢీకొని మహిళకు గాయాలు

కాచిగూడ, నవంబర్ 3 : షాపునకు నడుచుకుంటూ వెళ్తున్న మహిళను ద్విచక్రవాహనం ఢీకొట్టింది. కాచిగూడ ఎస్సై నరేశ్ తెలిపిన ప్రకారం.. గోల్నాకకు చెందిన బి.అరుణ గోల్నాకలో మిల్క్ పార్లర్ నడిపిస్తుంది. గత నెల 28వ తేదీ మధ్యాహ్నం ఇంటి నుంచి షాపునకు రావడానికి రోడ్డు దాటుతుండగా రామంతాపూర్‌కు చెందిన శ్రీను అనే వ్యక్తి ద్విచక్రవాహనంతో ఢీకొట్టడంతో అరుణ తల, చేతికి తీవ్ర గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలి భర్త భూమయ్య ఫిర్యాదు మేరకు శ్రీనుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కాచిగూడ, నవంబర్ 3: దవాఖానలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపిన వివరాల ప్రకారం.. వట్టేపల్లికి చెందిన గౌస్(58) వాచ్‌మెన్. గత నెల 30వ తేదీన బుద్వేల్-ఫలక్‌నామ రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడి ఉన్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు కుటుంబ సభ్యుల సూచన మేరకు లక్ష్మణ్‌ను నిమ్స్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు.

ద్విచక్రవాహనం మాయం

కాచిగూడ, నవంబర్ 3: ఇంటి ముందు పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనం మాయమైన ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. డీఎస్సై గండికోట సురేశ్‌కుమార్ వివరాల ప్రకారం.. నింబోలిఅడ్డా ప్రాంతానికి చెందిన బొడ్డం హనుమంతరావు(51) గత నెల 22వ తేదీన ఇంటి ముందు టీఎస్ 06 ఎస్ఎన్ 0880 ద్విచక్రవాహనాన్ని పార్కింగ్ చేశాడు. రెండు రోజుల తరువాత చూసేసరికి ద్విచక్రవాహనం కనబడలేదు. దీంతో అంతటా వెతికినా ఆచూకీ లభించక పోవడంతో కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్సై తెలిపారు.